
కౌటాల: సాండ్‌గాంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వసంత్ రావు


కాగజ్‌నగర్ పట్టణంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి కోనేరు రమాదేవి


సిర్పూర్(టీ): సిమ్లా నగర్‌లో కుండలు చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ

# ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్
- పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- అడుగడుగునా మంగళ నీరాజనాలు


పెంచికల్ పేట్ : ఎల్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ,ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, నాయకులు

పెంచికల్ పేట్ , నవంబర్ 15 ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని సిర్పూర్ ఎమ్మెల్యేఅభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం మండలంలోని దగ్గౌరపల్లి, చేడ్వాయి, పోతేపల్లి, బొంబాయి గూడ, ఎల్కపల్లి, ఎల్లూరు, పెంచికల్‌పేట్, అగర్‌గూడ, గుండెపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆయనకు భాజా భజంత్రీలు, మంగళ హారతులు, పూలదండలతో మహిళలు ప్రతి గ్రామాన ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ, గత ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఎన్నికల సమయంలో మాత్రం మురుకునీళ్లకు చేపలు వచ్చినట్లు ప్రతిపక్ష నాయకులు ఎగబడుతున్నారని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఎన్నికలు కాగానే ముళ్లేమూట సదురుకొని హైదరాబాద్ కు పరిగెడతారని ఎద్దేవా చేశారు. ఈ నియోజకవర్గ ప్రజల వెన్నంటి ఉంటు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే ఏకైక నాయకుడు ఈ కోనప్ప మాత్రమేనని చెప్పారు. గడిచిన పదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పేర్కొన్నారు. పెంచికల్‌పేట్ ఉమ్మడి బెజ్జూరు మండలం ఉన్నప్పుడు మొట్టమొదటిసారిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం 11/30 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయించానన్నారు. ప్రభుత్వ హయాం లో కేసీఆర్ ఆశీర్వాదంతో నూతన మండలం ఏర్పాటు చేసుకున్నామని, వాటితో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులో తీసుకువచ్చామని చెప్పారు. ఈ మండలంలోని పెద్దవాగులపై రెండు వంతెనలు, పెంచికల్ పేట్ నుంచి కాజల వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. వీటితో మీ భూముల ధరలు 50 వేల నుంచి 20 లక్షల దాకా పెరిగేలా కృషి చేశానని తెలిపారు. మరోసారి ఈనెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని కోనప్ప స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జాజిమొగ్గ శ్రీనివాస్ , సంజీవ్, దుర్గం రాజన్న, దేవాజి, చంద్రమౌళి, కళావతి, సుధాకర్, కమల, మదనయ్య, ఎంపీటీసీలు కమల, రా జన్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతి ,మండల కోఆప్షన్‌సభ్యుడు సాజిత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఘనపురం శ్రీనివాస్ నాయకులు సముద్రాల రాజన్న, ఎస్కే బాబు, శ్రీనివాస్, బండు, వెంకటచలం, పూదరి వెంకటి, ఎల్లూరి లచ్చన్న, కఖలీల్ బెగ్, గొల్లబాపు, ద యాకర్ గౌడ్, పెంటయ్య, భక్తు రామచందర్, భుజంగరా వు, సదాశివ ,రాజేశ్వర్ యువకులు,మహిళలు పాల్గొన్నారు.

**• అభివృద్ధిని చూసి ఓటేయండి**

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, నవంబర్ 15 : కాగజ్‌నగర్ పట్టణంలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వార్డు నెంబర్ 9, పాకీజానగర్, రైల్వే గేటు నుంచి ప్రారంభించి ప్రతి ఇంటి తలుపు తట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోను వివరిసూ కారు గుర్తుకు ఓటు వేసి కోనేరు కోనప్పను భారీ మెజారిటితో గెలిపించాలని ఓటర్లను కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ సిర్పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కోనేరు కోనప్పను ప్రజలు మళ్లీ ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోనేరు రమాదేవి, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కౌన్సిలర్లు, 9వ వార్డు ముఖ్యనాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, కోనేరు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**• బెజ్జూర్‌లో కోనప్ప సుడిగాలి పర్యటన**

బెజ్జూర్, నవంబర్ 15 : మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సుడిగాలి పర్యటన చేశారు. ప్రచారంలో భాగంగా ఆయన మండలంలోని పాపన్ పేటలో గ్రామస్తులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన దందెర మాన్కయ్య ఆధ్వర్యంలో 30 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడంతో వారందరికి ఎమ్మెల్యే కోనప్ప కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఇప్పలగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పొర్తెటి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం మండలంలోని ఎటిగూడ లో 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల కేంద్రంలోని కార్యకర్తలను కలిసి ప్రచార విషయాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో లభిస్తున్న ఆదరణతో తప్పనిసరి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రంలో ఆర్ఎంపీ యూనియన్ తమ మద్దతును ఎమ్మెల్యే అభ్యర్థి కోనప్పకు ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు కోనప్పను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిడం సకారాం, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్, జడ్పీటీసీ పంద్రం పుష్పలత, సీనియర్ నాయకుడు డోకె వెంకన్న, సర్పంచ్‌లు బుజాడి శేఖర్, ఆలం మంగళ, కోఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, ఎంపీటీసీ లంగారి శ్రీనివాస్, నాయకులు వడ్డెపల్లి శ్రీనివాస్, జావీద్ అలీఖాన్, జాహిద్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

**• కౌటాల మండలంలో..**

కౌటాల, నవంబర్ 15: బీఆర్ఎస్ ప్రచారం రోజురోజుకూ ఊపం దుకుంటోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి తెలియజేసిన నాయకులు ప్రచారం మరింత పెంచారు. బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు మండలంలోని పార్డీ, సాండ్‌గాం, వీరవెల్లి గ్రామాల్లో, మాజీ ఎంపీపీ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ వైగాం గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప సేవలు, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల, మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి కోనప్పను అధిక మెజారిటితో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో గుడ్లబోరి సర్పంచ్ రాందాస్, పార్డీ సర్పం చ్ కొడిపే లక్ష్మి, ఉపసర్పంచ్‌లు సురేశ్, దౌలత్, ఎంపీటీసీ వసంత్‌రావు, బీఆర్ఎస్ నాయకులు మధుకర్, నాందేవ్, బాజీరావు, బాలాజీ, వాయు, వంశీ, అశోక్, ఆనందరా వు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**• చింతలమానేపల్లి మండలంలో..**


చింతలమానేపల్లి, నవంబర్ 15: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో, వాడవాడలా ఇం టింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికల్లో కా రు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో కోనేరు కోనప్పను గెలిపించాలని ఓటర్లను కోరారు.

**• అభివృద్ధిని చూసి ఓటేయండి..**

సిర్పూర్(టీ), నవంబర్ 15 : సిర్పూర్(టీ) నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేసిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోనేరు చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీకృష్ణ కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలకేంద్రంలోని ఎస్టీకాలనీ, బెస్తకాలనీ, కాపువాడ, గొల్లవాడ, ఎస్సీ కాలనీ, మేషన్‌కాలనీల్లో ఇంటింటా తిరుగూతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోనప్ప అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, మరోసారి ఆశీర్వదిసేత మరింత అభివృద్ధి చేస్తారన్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలుచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కీజర్‌హుస్సేన్, యాదగిరి బ్రహ్మయ్య, ఈర్త సత్యనారాయణ, సుహేల్ అహ్మద్, తోట మహేశ్, విక్రమ్, ప్రసాద్, శ్రీకాంత్, బొమ్మన శ్రీనివాస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


పాపన్ పేటలో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


కౌటాల: వైగాం గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు


పెంచికల్ పేట్ : పాపన్ పేటలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప


చింతలమానేపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పెంచికల్ పేట్ : దరోగపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప